విశాలాంధ్ర అనంతపురం

www.visalaandhra.com

కర్నూలు, బుధవారం 14,ఫిబ్రవరి 2024

రైతులు కార్మికులకు శాపంగా మారిన బీజేపీ ప్రభుత్వం

దేశాన్ని కార్పోరేట్ కంపెనీలకు దోచిపెడుతున్న ప్రధాని మోదీ.....సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్

విశాలాంధ్ర - అనంతపురం అర్బన్ : సంయుక్త కిసాన్ మోర్చా కార్మిక సంఘాల ఐక్యవేదిక ప్రజా సంఘాల సమావేశం మంగళ వారం నగరంలోని నీలం రాజశేఖర్ రెడ్డి భవనంలో నిర్వహించారు. ఆపార్టీ అనుబంధం ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిరుతల మల్లికార్జున అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి జాఫర్, సహా ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు పరచకుండా మోసం చేశారని మోదీ పై విరుచుకు పడ్డారు. వ్యవసాయ, పరిశ్రమలు, గనులు, విద్యుత్, ఆటవి సంపద, రవాణా బ్యాంకులు,ఎల్ఐసి తదితరప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని ఆదాని,అంబానీ,తదితర కార్పొరేట్ కంపెనీలకు కట్టపెడుతుందని కేంద్ర ప్రభుత్వంపై మండిప డ్డారు. కార్పొరేట్ కంపెనీల లాభాలకు ఆటకంగా ఉన్న కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కార్మిక కోడ్లు తెచ్చింద న్నారు .రైతాంగ ఉద్యమానికి తలవంచి వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేసిన మరొక రూపంలో వాటిని అమలుపరచాలని చూస్తోందని దుయ్య పడ్డారు. విద్యుత్ చట్ట సవరణ బిల్లు పార్లమెంటు ముందు పెట్టి కార్పొరేట్ కంపెనీలకు రాయితీలు ఇచ్చిన ప్రభుత్వం సామాన్య ప్రజలను నిత్యవసర వస్తువులు అన్నిటి పైన జీఎస్టి పేరుతో పన్నులు పెంచి గత పదేండ్లలో బిజెపి ప్రభుత్వం అనుసరించిన విధానాల వల్ల ఆదానీ అంబానీలు ప్రపంచ కుబేరుల జాబితాలో చేరగా పేద రైతులు కవులు రైతులు వ్యవసాయ కార్మికులు 1,50,000 మంది బలవన్మరణం పాలయ్యారన్నారు. బిజెపి ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రానికి మరింత ద్రోహం చేసి ప్రత్యేక హోదాను నిరాకరించిందని మోదీ ప్రభుత్వంపై మండిపడ్డారు. స్వామినాథన్ కమిటీ సిఫారసుల ప్రకారం అన్ని పంటలకు మద్దతు ధర, రైతుల రుణాలు మాఫీ చేసి కేరళ తరహాలో రుణ ఉపశమన చట్టం,కనీస వేతనం 26,000,ఉపాధి హామీకి కేంద్ర బడ్జెట్లో 2 లక్షల కోట్ల కేటాయించి 200 రోజులకు పెంచి వేతనం 600 రూపాయలు రెండు పూటలా పని ఆన్లైన్ మాస్టర్ రద్దు చేసి ప్రజలను ఆదుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆహార భద్రత చట్టం, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపి కడప ఉక్కుపరిశ్రమను నిర్మించి ఆదుకోవాలన్నారు. వెనుకబడిన రాయలసీమ ఉత్తరాంధ్ర జిల్లాలకు ఇవ్వాల్సిన ప్రత్యేక ప్యాకేజీని అమలుపరచడం జాతీయ ప్రాజెక్టు అయిన పోలవరం నిర్వాసితుల నష్టపరిహారం పునరావాసం తనకు సంబంధం లేదంటూ రైల్వే పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని అమ్మకానికి పెట్టి రాజధాని నిర్మాణానికి పట్టెడు మట్టితో సరిపెట్టడం సిగ్గుచేటన్నారు. కృష్ణా జలాల పంపిణీలు రాష్ట్రానికి ద్రోహం తలపెట్టి ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిపై వేధింపులకు గురి చేస్తూ అక్రమ కేసులు బనాయిస్తూ రాజ్యాం గాన్ని ఉల్లంఘిస్తోందనిబీజేపీ ప్రభుత్వాన్ని దుయ్యపడ్డారు.....ఫిబ్రవరి 16న దేశ వ్యాప్తంగా గ్రామీణ బంధు విజయవంతం చేయాలని పరిశ్రమ లన్నింటిలో కార్మిక సమ్మె జరిగేలా అన్ని రైతు,కార్మిక సంఘా ల,అసోసియేషన్లు, ఫెడరేషన్లు, వినియోగదారుల సంఘాలు, ఉద్యోగ,ఉపాధ్యాయ, విద్యార్థి, యువజన,మహిళ,సాంస్కృతిక సంఘాలు గ్రామీణ బందును పారిశ్రామిక సమ్మెను జయప్ర దం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు లింగమయ్య, కేశవరెడ్డి, టి నారాయణ స్వామి,టి రంగయ్య,పి రామకృష్ణ, రాజేష్ గౌడ్, నాగరాజు,జె మల్లికార్జున,వై ఎల్ రామాంజనేయులు,ఏ మల్లికార్జున,రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చెన్నప్ప యాదవ్,ఏ టి యు సి నగర కార్యదర్శి వీకే కృష్ణుడు, గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కే పోతులయ్య, ఎస్ఎఫ్ఐడబ్ల్యు పార్వతీ ప్రసాద్,కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎన్ రామకృష్ణ,ప్రజా సంఘాల నాయకులుబండి రామకృష్ణ,సి నాగప్ప,కృష్ణా నాయక్, వెంకటరాముడు పాల్గొన్నారు.

మెగా కాదు..దగా డీఎస్సీ

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: మెగా డీఎస్సీ ఇస్తామని చెప్పి ఐదేళ్ళగా నిరుద్యోగులను ఊరించి మెగా మోసం చేశారని , అప్రంటిస్ విధానం తీసుకువచ్చి నిరుద్యోగులను నిలువునా మోసం చేశారని అఖిలభారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్ ఏపీ నిరుద్యోగ జేఏసీ కన్వీనర్ పవన్ కుమార్ యాదవ్ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు హనుమంతు మాట్లాడుతూ నాణ్యమైన విద్య, ఉన్నత విద్యా ప్రతి ఒక్కరికి అందాలని పదేపదే చెప్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యార్థులకు పాఠాలు చెప్పే ఉపాధ్యాయ ఉద్యోగాలే భర్తీ చేయలేదన్నారు నాడు నేడు పేరుతో కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారు. పాఠశాలలో ఉపాధ్యాయులు లేకపోతే ఖర్చు అంతావృధా కాదా వారు ప్రశ్నించారు. ఎన్నికల ముందు రాష్ట్రంలో 25000 ఉపాధ్యాయులు ఖాళీగా ఉన్నాయని వాటిని మెగా డీఎస్సీ ద్వారా భర్తీ చేస్తామని ఐదేళ్ళుగా ఊరించి ఊరించి ఇప్పుడు చావు కబురు చల్లగా చెప్పినట్లు 6100 ఇవ్వంటం మెగా మోసం అన్నారు అందులోనూ అప్రెంటిస్ విధానం తీసుకువస్తున్నారని అప్రెంటిస్ విధానం రద్దు చేయాలన్నారు. ఐదేళ్ళుగా కోచింగ్ సెంటర్లలో హాస్టల్లో రూమ్‌లలో ఉంటూ డీఎస్సీ కోసం సిద్ధమవుతున్నారు ఐదేళ్ల కాలంతోపాటు,డబ్బు,యువ శక్తి ప్రభుత్వ విధానాల వలన వృధా అయిందన్నారు మెగా మోసం చేసిన జగన్ ప్రభుత్వాన్ని నిరుద్యోగులే కుల్చుతారన్నారు. మెగా డీఎస్సీ ఇవ్వకపోతే మెగా ఓటమి తప్పదన్నారు. గ్రూప్ 1 పరీక్ష విధానం మారుస్తామని మోసం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మోహన్ కృష్ణ, ఏపీ నిరుద్యోగ జేఏసీ నాయకులు మహబూబ్, పాషా, ఏఐఎస్ఎఫ్ తాలూక ప్రధాన కార్యదర్శి సాయికుమార్, కార్యవర్గ సభ్యులు బాలాజీ, ధనుష్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

చిత్రలేఖనంలో ప్రథమ బహుమతి సాధించిన కిరణ్ కుమార్

విశాలాంధ్ర - శింగనమల : అనంతపురం ఆర్ట్స్ కళాశాల మైదానం లో జరిగిన నాలుగో సంవత్సరం అనంత బాలోత్సవం కార్యక్రమానికి అనంత పురం జిల్లా నలు మూలల నుండి స్కూల్ విద్యార్థులు వేల సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. అనంత బాలోత్సవం కార్యక్రమంలో శింగనమల మండలం శోదన పల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ లో తొమ్మిదవ తరగతి చదువుతున్న పేట కిరణ్ కు మార్ అనే విద్యార్థి చిత్రలేఖనం డ్రాయింగ్ గీయడంలో మొదటి బహుమతిసాధించాడు, కిరణ్ కుమార్ నిరుపేద కుటుంబంలో పుట్టి చిత్రలేఖనం గీయడంలో ప్రతిభను కనపరుస్తూ ఎంత కష్టమైనా బొమ్మలు గీయడంలో సునాయాసంగా గీస్తూ కష్టపడి చదువుతూ తన స్కూలుకు మంచి పేరు తీసుకురావడం సంతోషకరదగ్గ విషయమని ఉపాధ్యాయులు అభినందించారు.

అక్రమ మద్యం బాటిళ్లు స్వాధీనం

విశాలాంధ్ర-శింగనమల: అనంతపురము ఎస్పీ ఆదేశాల మేరకు,అనంతపు రము రూరల్ డిఎస్పీ పరివేక్షణలో,శింగనమల సర్కిల్ ఇన్స్పెక్టర్ ఉత్తరువుల మేరకు శింగనమల పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ యం.చంద్ర శేఖర్‌కు రాబడిన సమాచారం మేరకు ఎస్సై చంద్రశేఖర్ సిబ్బంది శింగనమల మండలం,శింగనమల గ్రామంలో జెల్లీ లక్ష్మీనారాయణ, వయస్సు 65 సంవత్సరములు తండ్రి :జెల్లీ ఎర్రన్న,గొల్ల వీది,శింగనమల గ్రామము,మండలము అను వ్యక్తి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమమధ్యం అమ్ముతుండగా అతనిని పట్టుకొని,అతని వద్ద 11 (180 ఎంఎల్) మధ్యం బాటిల్లను సీజ్ చేసి కేసు నమోదు చేశామని ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు.

జేఈఈ మెయిన్లో టాపర్ గా శెట్టూరు యువకుడు

విశాలాంధ్ర-శెట్టూరు: జేఈఈ మెయిన్లో ఎన్ టి ఏ ర్యాంకింగులో శెట్టూరు గ్రామానికి చెందిన పటాన్ మహమ్మద్ అఖిల్ ఖాన్ టాపర్ నిలిచాడు. శెట్టూరు మండల కేంద్రం చెందిన ఉపాధ్యాయుడు అబ్దుల్ వహాబ్ ఖాన్, శంషాద్ కుమారుడు అఖిల్ ఖాన్ (నెంబర్ : 240310894612) జేఈఈ మెయిన్స్ ఫలితాలలో 97.2 పర్సెంటయిల్‌సాధించి టాపర్ నిలిచాడు. గ్రామంలో పెద్ద ఎత్తున ప్రజలు అభినందనలు తెలియజేశారు. అనంతరం వారి తల్లిదండ్రులు మీడియాతో మాట్లాడుతూ కీర్తిశేషులు కమ్యూనిస్టు పార్టీ నాయకుడు కాసిం సాబ్ మా నాన్న మమ్మల్ని ఉపాధ్యాయ వృత్తిలో మమ్మల్ని చూసి అదేవిధంగా మా కుమారుడు కూడా మా అడుగుజాడల్లో నడిచి జేఈఈ ఫలితాల్లో మంచి మార్కులు రావడం చాలా సంతోషమని ఆనందం వ్యక్తం చేశారు. విజయవాడలో ప్రస్తుతం ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం ఎంపీసీ గ్రూపు చదువుతున్నాడు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు ఫిరోజ్ ఖాన్,నవాజ్ ఖాన్ యుటిఎఫ్ నాయకులు అభినందనలు తెలిపారు. ప్రజా ప్రతినిధులు ఇన్ఫినిటీ చైర్మన్ బద్రి నాయక్, ఎమ్మెస్ హనుమంత రాయుడు, తదితరులు విద్యార్థికి అభినందనలు తెలిపారు.

ట్రాక్టర్లు పట్టివేత

విశాలాంధ్ర-శింగనమల : మండల పరిధిలోని తరిమెల గ్రామం నుండి గార్లదిన్నెకు అక్రమంగా ఇసుకతలి స్తున్న ట్రాక్టర్లను డ్రైవర్లను అదుపు లోకి తీసుకున్న శింగనమల ఎస్ ఐ చంద్రశేఖర్,ఎస్ఐ చంద్రశేఖర్ మాట్లా డుతూ మండలంలో ఎక్కడైనా అక్రమంగా ఇసుక రవాణా మద్యం పేకాట కోడి పందాలు తదితర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినట్లయితే అలాంటి వారిపైన చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు కూడా ఎటువంటి సమస్యలు ఉన్నా వెంటనే పోలీస్ స్టేషన్‌కు సమాచారం తెలియజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి రైతుకు పంట నష్ట పరిహారం అందించాలి

విశాలాంధ్ర-యాడికి: పెద్దవడుగూరు మండల పరిధిలోని అప్పేచెర్ల గ్రామంలో వర్షాలు లేక పంటలు నష్టపోయిన ప్రతి రైతుకు పంట నష్టపరిహారం అందించాలని సిపిఐ సీనియర్ నాయకులు సూర్యనారాయణ రెడ్డి సిపిఐ మండల కార్యదర్శి వెంకట రాముడు యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సూర్యనారాయణ రెడ్డి, వెంకటరాముడు యాదవ్ మాట్లాడుతూ రైతులు కౌలు రైతులు పెట్టిన పంటలన్నీ తీవ్రంగా నష్టపోయి ఇప్పటికే పంటల వారీగా ఎకరాకి 30 వేల రూపాయల నుండి లక్ష రూపాయల వరకు పంటలకు పెట్టుబడి పెట్టి అనావృష్టి వలన తీవ్రంగా నష్టపోయారు అన్నారు.అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సచివాలయ కార్యదర్శి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి పోలా రంగస్వామి రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి ఆదినారాయణ యాదవ్, అప్పేచెర్ల కార్యదర్శి నారాయణస్వామి, సిపిఐ నాయకులు అల్లావలి, లాలు భాష ,చారు గుండ్ల వెంకటరాముడు, బద్దెల రామాంజనేయులు, నాగరాజు, నారాయణస్వామి, రంగా పాల్గొన్నారు.

వైభవంగా అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలం కేంద్రమైన బొమ్మనహాళ్లోని అంబేద్కర్ కాలనీలో మంగళవారం ఆధ్యాత్మికశోభను సంతరించుకుంది.వేలాదిగా తరలి వచ్చిన భక్తులతో పండువ వాతావరణం నెలకొంది.గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో మూడు ముఖలమ్మా అమ్మవారి విగ్రహా ప్రతిష్టా మహోత్సవం మంగళవారంభక్తిశ్రద్దల మధ్య అంగరంగ వైభవంగా జరిగింది.

అధికారులను బ్లాక్ మెయిల్ చేసేది చంద్రబాబే..

- వచ్చే ఎన్నికలకు ఇది శంఖారావం
- సిద్ధం సభ ఏర్పాట్లను పరిశీలించిన ఇంచార్జ్ మంత్రి పెద్దిరెడ్డి

విశాలాంధ్ర- రాప్తాడు : అధికారంలో ఉంటే అధికారులను బ్లాక్ మెయిల్ చేసే లక్షణం చంద్రబాబుదని ఈనెల 18న రాప్తాడులో జరగనున్న సిద్ధం సభ వచ్చే ఎన్నికలకు శంఖారావమని జిల్లా ఇంచార్జి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. రాప్తాడులో సిద్ధం సభ ఏర్పాట్లను సోమవారం ముఖ్యమంత్రి టూర్ కోఆర్డినేటర్ తలశిల రఘురాంతో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడారు. ఇప్పటికే భీమిలి, ఏలూరులో సభ విజయవంతంగా నిర్వహించామన్నారు. ఈ సభలో ఎన్నికలకు సంబంధించి పార్టీ నాయకులకి సిఎం వైఎస్ జగన్ దిశానిర్దేశం చేస్తారన్నారు. టిడిపి పతనావస్థకు చేరిందనిమ్మ. ఇది ప్రారంభం మాత్రమేనన్నారు. తెలంగాణ అసెంబ్లీలో చర్చ వింటే ఏపి అభివృద్ధి ఏ స్థాయిలో జరిగిందో తెలుస్తుందన్నారు. జగన్ పట్టుదలతో రాష్ట్ర అవసరాల మేరకు చిత్తశుద్ధితో పని చేస్తున్నారన్నారు. వైఎస్సార్ సీఎంగా ఉన్నప్పుడు ఎంత ప్రాజెక్టుల్లో నీరు నిలబెట్టారో, సిఎం వైఎస్ జగన్ దానికి రెట్టింపు నిలబెట్టారన్నారు. టిడిపి ఏమి చేసిందని చెప్పుకునే పరిస్థితిలో కూడా లేదన్నారు. షర్మిల టిడిపి అజెండాలో బాగంగా పని చేస్తున్నారన్నారని వ్యాఖ్యానించారు. అందరూ ఏకమవుతారని మొదటి నుండి చెప్తున్నామని. సిఎం జగన్ ఎప్పుడూ సింగిల్ గానే వస్తారన్నారు. టిడిపి నమోదు చేసిన దొంగ ఓట్ల వల్ల గతంలో మేము కొన్ని సీట్లు ఒడిపోయామని..మేము ఎలాంటి దొంగ ఓట్లు నమోదు చేయలేదన్నారు. టీడీపీ, బీజేపీ, జనసేన పొత్తులతో వచ్చినా వచ్చే ఎన్నికల్లో 175 సీట్లు గెలిచి మరోసారి అధికారం చేపట్టి జగన్ సీఎం అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, అనంత వెంకటరామిరెడ్డి, వై.వెంకటరామిరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, శంకరనారాయణ, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి, జెడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ, డీసీసీబీ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, నగర మేయర్ వసీం, ఆర్టీసీ రీజినల్ చైర్మన్ మంజుల, డిప్యూటీ మేయర్లు కోగటం విజయభాస్కర్ రెడ్డి, వాసంతి సాహిత్య, మాజీ మంత్రి హెచ్చీ నర్సెగౌడ్, ఐడీసీ మాజీ ఛైర్మన్ నల్లపరెడ్డి నాయకులు పెన్నోబిలేసు, రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - రాయదుర్గం అర్బన్: దేశ వేప్తంగ జరుగు 11 జాతీయ కార్మిక సంగాలు, దాదాపు 550 ప్రథమిద్యం వచ్చేస్తున కిసాన్ సంయుక్త మోక్షం అఖిల భారత వ్యవస్థ సంగం మరియు వ్యవసాయ కార్మిక సంఘం, కవుల దారుల సంగమం,జాతీయ సమేత బందుకు ఈ నేల 16న పిలుపునిచ్చిందని ఈ బందును నియోజక వర్గంలో జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.డీ. సంజీవప్ప,జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. నాగార్జున పిలుపుని ఇచ్చారు. మంగళవారం పట్టణంలోని ఏపీ ఎన్జీవో బావన్ లో సిపిఐ, సిపిఎం, ఈతర కార్మిక, కర్షక, విద్యార్థి సంఘాల నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుత అధికార కేంద్ర బిజెపి ప్రభుత్వం భారతదేశంలో గత10సంవత్సరాల నుండి మతోన్మాద కార్పొరేట్ అనుకూల విధానాలను కేంద్ర బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్నదన్నారు.కావున కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా16తారీకున జరుగు ఈ సార్వత్రిక సమ్మెను జయప్రదం చేద్దాం పిలువు నివ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ తాలూకా సహాయక కార్యదర్శి గురు స్వామి, ఏపీ రైతు సంఘం తాలూకా అధ్యక్ష కార్యదర్శులు నరసింహులు, తిప్పేస్వామి, ఏఐవైఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కోట్రెష్, సిపిఐ మండల కార్యదర్శి దుర్గన్న, ఏఐఎస్ఎఫ్ తాలూకా అధ్యక్ష కార్యదర్శులు అభి అంజి, మహిళా సమైక్య పట్టణ కార్యదర్శి పార్వతి, ఎన్.ఎఫ్.ఐ డబ్ల్యూ నాయకులు, ఐ.వై.ఎఫ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

జగన్నతోనే మహిళా సాధికారత సాధ్యం

విశాలాంధ్ర-శెట్టూరు: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తోనే మహిళా సాధికారత సాధ్యమైందని అనంతపురం పార్లమెంట్ సభ్యులు కళ్యాణ్ దుర్గం నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ తలారి రంగయ్య అన్నారు. శెట్టూరు మండల కేంద్రంలోని ఎంపిపి ఫౌండేషన్ ప్లస్ స్కూల్ లో ఏర్పాటు చేసిన వై.ఎస్.ఆర్ ఆసరా నాలుగవ విడత పంపిణీ కార్యక్రమానికి నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరై అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ సందర్భంగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు డా.తలారి రంగయ్య మాట్లాడుతూ శెట్టూరు మండల వ్యాప్తంగా 764 సంఘాలు గాను నాలుగు కోట్ల 15 లక్షలు సంఘ సభ్యులు ఖాతాలో జమ చేసిన ఘనత మన ప్రభుత్వం అని ఆయన అన్నారు. మహిళలంతా తమకు అందించిన సొమ్మును తమ కుటుంబాలను అభివృద్ధి కోసం వినియోగించడం కనిపిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మండల జెడ్పీటీసీ మంజునాథ్ ఎంపీపీ లక్ష్మీదేవి, ఏసీ రాధా రాణి ఎంపీడీవో నరసింహారావు,వైస్ ఎంపీపీలో చెవులు కిష్టప్ప ముత్యాలు, వైసిపి నాయకులు బోయ తిప్పే స్వామి ఎమ్మెస్ హనుమంతరాయుడు ఏపిఎం సద్దాంప్ప,మండల సమైక్య అధ్యక్షులు సీసీలు,సర్పంచులు, ఎంపీటీసీలు వాలంటీర్లు,మహిళ స్వయం సహాయక సంఘాల సభ్యులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలకు ఏర్పాట్లు చేపట్టాలి

విశాలాంధ్ర-ఉరవకొండ : సార్వత్రిక ఎన్నికలు -2024 నేపథ్యంలో స్ట్రాంగ్ రూమ్ మరియు డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉరవకొండ అసెంబ్లీ నియోజకవర్గంకు సంబంధించి ఉరవకొండ పట్టణంలోని జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేయనున్న స్ట్రాంగ్ రూమ్ మరియు డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను జాయింట్ కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల ముందస్తు ఏర్పాట్లను చర్చించి, సంబంధిత అధికారులకు తగిన సూచనలను జాయింట్ కలెక్టర్ జారీ చేశారు. అన్ని రకాల ఏర్పాట్లను ముందుగానే చేపట్టాలని ఆదేశించారు. అనంతరం ఉరవకొండ కార్యాలయంలో ఎన్నికల నియోజకవర్గ నోడల్ అధికారులతో జెసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించి ముందస్తు ఏర్పాట్లు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఆర్వో శిరీష, డిఎస్పి శివభాస్కర్ రెడ్డి, తహసిల్దార్ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణకార కార్మికులను ప్రభుత్వమే ఆదుకోవాలి

విశాలాంధ్ర-తాడిపత్రి: స్వర్ణకారుల కార్మికులను ప్రభుత్వమే ఆదుకోవాలని పట్టణ స్వర్ణకార సంఘం సభ్యులు ప్రభుత్వాన్నికి తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తరతరాల నుండి స్వర్ణకార కార్మికుల మైన మేము స్వర్ణకార వృత్తిని నమ్ముకొని, రకరకాలైన బంగారు ఆభరణాలు తయారు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాము. దాదాపు పది సంత్సరాల నుండి మిషనరీల ద్వారా కొయంబత్తూర్, బొంబాయి తదితర ప్రాంతాల నుండి బంగారు ఆభరణాలు తయారు చేసి మార్కెట్లోకి వారే స్వయంగా వచ్చి బంగారు షాపులకు విక్రయిస్తున్నారు. దీంతో స్వర్ణకారుల కార్మికులకు పని తక్కువై చాలీచాలని కూలితో ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము. ఇలా రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 20వేల కుటుంబాలు, అందులో తాడిపత్రి ప్రాంతంలోని స్వర్ణకారులు 350 మంది ఉన్నారన్నారు. ప్రభుత్వం తమను గుర్తించి తమ స్వర్ణకారులకు బ్యాంకుల ద్వారా వడ్డీ లేని రుణాలు, పావలా వడ్డీకి రుణాలు, సబ్సిడీ రుణాలు మంజూరు చేయిస్తే తాము చిన్నచిన్న బంగారు షాపులు ఏర్పాటు చేసుకొని జీవనం కొనసాగిస్తామన్నారు.వైసిపి ప్రభుత్వం వచ్చినప్పటినుండి నవరత్నాల పేరుతో ప్రతి పేదవానికి గడపగడపకు సంక్షేమ పథకాలు అందజేస్తుందన్నారు.కావున వైసీపీ ప్రభుత్వం క్షేత్రస్థాయిన పరిశీలించి స్వర్ణకార కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని స్వర్ణకారుల సంఘం విజ్ఞప్తి చేస్తున్నాం.

ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్సీని అమలు చెయ్యాలి

యూనియన్ అధ్యక్షులు బత్తుల కోదండరామిరెడ్డి

విశాలాంధ్ర-ఉరవకొండ: వైద్య ఆరోగ్య ఉద్యోగస్తుల సమస్యలను పరిష్కరించే పిఆర్సిని తక్షణమే ఇవ్వాలని పిఆర్సి ఇవ్వడానికి వీలుగాని ఎడల 26% అయ్యార్ మధ్యంతర భృతి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డిని సోమవారం విజయవాడలో స్వయంగా కలిసి వైద్య ఆరోగ్య ఉద్యోగస్తుల సమస్యలు పరిష్కరించాలని కోరినట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు భక్తుల కోదండరామిరెడ్డి తెలిపారు. మంగళవారం ఉరవకొండలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2003 నుంచి కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న వైద్య ఆరోగ్య సిబ్బందిని ముఖ్యమంత్రి పర్మినెంట్ చేయడాని హర్షిస్తున్నామని అయితే దురదృష్టవశాత్తు పర్మనెంట్ కాకుండానే దాదాపు 40 మంది మరణించడం జరిగిందని వారి కుటుంబాలను కాకుండా ఆదుకోవాలని కోరినట్లు తెలిపారు. మరణించిన కుటుంబాలకు ప్రభుత్వం ఏ మాత్రం ఆర్థిక సహాయం ఇవ్వలేదని ముఖ్యమంత్రి మానవతా దృక్పథంతో వారి కుటుంబాలకు జీవనోపాధి కల్పించాలన్నారు. చనిపోయిన కుటుంబాలకు పరిహారం అందించి ఆదుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టర్ ఆఫ్ హెల్త్ పద్మావతి కి ముఖ్య కార్యదర్శి కృష్ణ బాబు కి కూడా యూనియన్ తరపున విజ్ఞప్తి చేసినట్లు ఆయన తెలిపారు.

అక్క చెల్లెమ్మలకు కొండంత అండ

విశాలాంధ్ర - కణేకల్లు : వైయస్ఆర్ ఆసరా పథకం ద్వారా డ్వాక్రా అక్క చెల్లెమ్మలకు కొండంత అండ అని, ప్రతి ఇంటిలో పండగ వాతావరణం నెలకొందని మాజీ ఏపీఐఐసీ చైర్మన్, రాయదుర్గం నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి ప్రజాప్రతినిధులుతో చెక్కులను అట్టహాసంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వై.యస్.ఆర్ ఆసరా 4వ విడత సంబరాల్లో భాగంగా కణేకల్లులో ఏర్పాటు చేశారు. కణేకల్ మండలంలో ఆర్టీసీ బస్టాండ్ లో జరిగిన నాలుగో విడత వైయస్ఆర్ ఆసరా కార్యక్రమంలో పాల్గొని, కణేకల్ మండలంలోని మొత్తం 926మహిళలకు పొదుపు సంఘాలకు 5.77 కోట్లు మంజూరైనది. వై.యస్.ఆర్ ఆసరా చెక్కులను పొదుపు సంఘాల అక్కచెల్లెళ్లకు అందజేసిన మాజీ ఏపీఐఐసీ చైర్మన్,రాయదుర్గం నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి,ఏడిసిసి బ్యాంక్ చైర్మన్ పామిడి లిఖిత, పామిడి వీరాంజనేయులు ఈ సందర్భంగా మెట్టు గోవిందరెడ్డి ఆధ్వర్యంలో అక్కచెల్లెమ్మలు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి, స్థానిక సర్పంచ్, నిర్మల, ఎంపీపీ సంధ్య, వైస్ ఎంపీపీ, జడ్పీటిసి, వివిధ గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు, టౌన్ కన్వీనర్, కేశవరెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉషారాణి, రాజగోపాల్ రెడ్డి, పైనేటి తిమ్మప్ప, తదితర ముఖ్య నాయకులు,తాసిల్దార్ ఇందిర రాణి, ఇన్చార్జ్ ఎంపిడిఓ గూడన్న,ఇతర అధికారులు,పార్టీ కార్యకర్తలు. తదితరులు పాల్గొన్నారు.

వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించండి

విశాలాంధ్ర - ఉరవకొండ : కీటక జనీత వ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పించాలని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ వెంకటేష్ నాయక్ తెలిపారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దోమ కాటు వలన డెంగీ మలేరియా ఫైరియా చికున్ గున్యా లాంటి ఎన్నో వ్యాధులు వస్తున్నాయని దోమ పుట్టకుండా, దోమ కుట్టు కుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజల్లో చైతన్యం కలిగించాలని డాక్టర్ తెలిపారు.ప్రతి శుక్రవారం డ్రై పాటించవలసిన ఆవశ్యకతను కూడా ప్రజలకు వివరించాలని సూచించారు. ఫీల్డ్ సిబ్బంది తమకు నిర్దేశించిన రక్త పూతల లక్ష్యాన్ని పూర్తి చేరుకొంటున్నారా లేదా అనే అంశాన్ని పర్యవేక్షణ చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మలేరియా యూనిట్ అధికారి భక్తుల కోదండరామిరెడ్డి సి హెచ్ ఓ నాగ రంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ షఫీ, సూపర్వైసర్లు శేఖర్, స్వర్ణలత, స్టాఫ్ నర్స్ సునీత పాల్గొన్నారు.

సచివాలయలను ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం వెనుక ఉన్న సచివాలయం -3 , సంతమార్కెట్ లోని సచివాలయం -2, రైతుభరోసా కేంద్రం అదేవిధంగా కమలపాడు గ్రామంలో సచివాలయం,రైతుభరోసా కేంద్రం, హెల్త్ క్లినిక్ ను పత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, మాజీ జెడ్పీటిసి వెన్నపూస వెంకటరామిరెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు బాల రమేష్ బాబు, ఎంపీడీఓ సావిత్రి,ఈఓ ఎర్రిస్వామి సర్పంచ్ పందు అనురాధ, ఉపసర్పంచ్ కాసా చంద్రమోహన్, బ్రహ్మానంద రెడ్డి వైసీపీ రాయల చెరువు సమన్వయకర్త తలారి నాగేష్, ఎంపీటీసీ సభ్యులు బొంబాయి బ్రదర్ వెంకటనాయుడు, అవుకు నాగరాజు, గొడ్డుమర్రి రామామోహన్ వార్డ్ మెంబెర్స్ గుంత తిరుపతి, మేకల రామచంద్ర, గజ్జి బాలపెద్దయ్య, మండల ప్రధాన కార్యదర్శి కోట చౌదరి, ఎస్సీ సెల్ కన్వీనర్ పందు శ్రీరాములు జె సి ఎస్ కన్వీనర్ శివప్రసాద్ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

మాతృ శిశు మరణాలపై సమీక్ష

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ.బి దేవి అధ్యక్షతన గత మాసంలో జిల్లాలో జరిగిన 5 శిశు మరణాలు కు గల కారణాలు పైన సంబంధిత ఆ ప్రాంత డాక్టర్స్ మరియు సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమీక్షా సందర్భంగా జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ బి.దేవి మాట్లాడుతూ మాతృమరణాలు శిశుమరణాలు నివారించాలన్నారు. శిశు మరణం కానీ జరిగినప్పుడు మరణానికి గల కారణాలు తెలుసుకొని. మరో సారి అలాంటికారణం తో మరణం జరగకుండా డాక్టర్స్, సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి గర్భిణీ స్త్రీని 12 వారలు లోపు రిజిస్ట్రార్ చేసుకొని. ,ఆమెకు అన్నిరకాల వైద్య పరీక్షలు. వైద్యసేవలు అందించాలని కోరారు ,ఏ తల్లి ప్రసవ అనంతరం అధిక రక్తస్రావంతో మరణించ కూడదని , ప్రతి గర్భిణీ స్త్రీని పరీక్షించాలని. ప్రమాదకర లక్షణాలు వున్న గర్భిణీ స్త్రీల పట్ల తగిన జాగ్రతలు తీసుకొంటూ సుఖప్రసవం జరిగేలా చూడాలని ఆదేశించారు. అలాగే ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలకు కనీసం 10 డెలివరీలు చేయాలనీ తెలిపారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 14,ఫిబ్రవరి 2024

అధైర్య పడొద్దు అండగా ఉంటాం

మూడు లక్షల చెక్కును అందజేసిన భువనేశ్వరి

విశాలాంధ్ర - పుట్టపర్తి : అధైర్య పడొద్దు అండగా ఉంటామని నారా భువనేశ్వరి పేర్కొన్నారు. మంగళవారం నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా గాజులపల్లి లో టీడీపీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించి 3 లక్షల రూపాయలు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గాజుల పల్లిలో టిడిపి కార్యకర్త మునిమడుగు బావయ్య కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఆదుకుంటుందని మనోధైర్యం చెప్పారు. చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక గుండెపోటుతో అక్టోబర్ ఒకటో తేదీ బావయ్య మృతి చెందాడ న్నారు.బావయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. బావయ్య కుటుంబ సభ్యులను ఓదార్చి,వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకు న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పార్థసారథి, పుట్టపర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ పల్లె రఘునాథ్ రెడ్డి, మాజీ మంత్రి పరిటాల సునీత,మాజీ మంత్రి నిమ్మల కిష్టప్ప, ఎమ్మెల్సీ తిప్పేస్వామి,పెనుగొండ ఇంచార్జ్ సవితమ్మ, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు జీవో విడుదల చేయాలి

విశాలాంధ్ర - హిందూపురం : మున్సిపల్ ఇంజనీరింగ్, పారిశుద్ధ్య కార్మికులు మున్సిపల్ ఎంఈ కు, ఏఐటీయుసి ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈసందర్భంగా ఏఐటీయూసీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం సమ్మె కాలంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని మున్సిపల్ కౌన్సిల్ హాల్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. నెల రోజుల్లోపు మంత్రివర్గ ఉప సంఘంతో చర్చించి జీవో విడుదల చేస్తామని ప్రభుత్వం హామి ఇచ్చి ఇప్పటికీ అమలు చేయకపోవడం సరైన పద్ధతి కాదని, వెంటనే ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం జీవో విడుదల చేసి కార్మికులకు న్యాయం చేయాలని లేని పక్షంలో దశల వారి ఉద్యమాన్ని చేపడుతామని హెచ్చరించారు. ప్రభుత్వం కాలయాపన చేస్తూ కార్మికుల పట్ల నిర్లక్ష్య వైఖరి విడనాడాలని ప్రభుత్వం చర్చలు జరిపే సమయం లోనే, నెల రోజులలోపు కార్మికులకు ఇచ్చిన హామీలను జీవో రూపంలో విడుదల చేసి న్యాయం చేయకపోతే మరోసారి కూడా సమ్మెకు పోవడానికి కార్మికులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం నాయకులు నరేష్, నాగలక్ష్మి, ఇరగమని, ఆదిల్, శ్రీనివాసులు, రాజేష్, విశ్వనాథ్ పారిశుద్ధ్య విభాగం పట్టణ అధ్యక్షులు ముత్యాలప్ప, కార్యదర్శి సురేష్, నవీన్, తిరుమలేష్, వెంకటేష్, వినోద్ కుమార్, సహాయ కార్యదర్శి బాలాజీ, సిద్ధమ్మ, అంజి తదితరులు పాల్గొన్నారు.

దేశవ్యాప్త గ్రామీణ బంద్ జయప్రదం చేయండి

రైతు సంఘాలు సిఐటియు,ఏఐటీయూసీ నేతలు పిలుపు

విశాలాంధ్ర-బత్తలపల్లి : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు, కార్మికులకు, పేదలకు, మోటర్ వెహికల్ డ్రైవర్లకు వ్యతిరేకంగా అనేక రకమైన ప్రమాదకమైన చట్టాలు తీసుకు రావడం జరిగిందని వాటికి వ్యతిరేకంగా ఈనెల 16వ తేదీన దేశవ్యాప్తంగా గ్రామీణ బంద్ ను నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జంగాలపల్లి పెద్దన్న, ప్రధాన కార్యదర్శి జే వి రమణ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సీపీఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరులతో మాట్లాడుతూ ఆమె నాతో కమిషన్ సిఫారసు అమలు చేయాలన్నారు. అలాగే ప్రతి రైతుకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేసి రుణ విముక్తి చట్టాన్ని తీసుకురావాలన్నారు. ప్రతి కార్మికునికి కనీస వేతనం రూ. 26వేలు అమలు చేయాలన్నారు. పోలవరం ప్రాజెక్టుకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రతి రైతుకు ఇన్పుట్ సబ్సిడీ వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కమతం కాటమయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కుల్లాయప్ప, సిపిఐ మండల కార్యదర్శి బండల వెంకటేష్, సహాయ కార్యదర్శి నాగభూషణ, దాసరి వెంకటప్ప,బిల్లే చంద్ర, మాతంగి వెంకటేష్ తదితరులు ఉన్నారు.

ఓటర్లకు పోలింగ్ కేంద్రాలు అనుకూలంగా ఉండే విధంగా ఏర్పాటు చేయండి

జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు

విశాలాంధ్ర - ధర్మవరం : పట్టణం లోని రూరల్ పరిధిలో ఓటర్లకు పోలింగ్ కేంద్రాలు అనుకూలంగా ఉండే విధంగా తగిన ఏర్పాట్లను వేగవంతంగా చేయాలని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు తెలిపారు. మంగళవారం సాయంత్రం కలెక్టర్ ఆకస్మికంగా మండల పరిధిలోని నిమ్మలకుంట సీసీ కొత్తకోటలోని పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. పోలింగ్ కేంద్రాలలో ర్యాంపులు ఉన్నాయా? లేదా? తగిన ఫర్నిచర్ ఉందా? విద్యుత్తు, త్రాగునీరు వ్యవస్థకు అవకాశం ఉందా? లేదా? అన్న విషయాలను తాసిల్దార్ రమేష్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాలలో తగిన ఏర్పాట్లు తొందరలోనే చేయాలని తెలిపారు. ఎక్కడ ఎటువంటి పొరపాట్లకు తావు ఇవ్వరాదని వారు ఆదేశించారు. వీఆర్వోలు యోగేశ్వర్ రెడ్డి, భాస్కర్, విష్ణువర్ధన్, వీఆర్ఏలు, తాసిల్దార్ సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన నారా భువనేశ్వరి

విశాలాంధ్ర-కదిరి: పట్టణ పరిధిలో 8వ వార్డులోటీడీపీ కార్యకర్త మద్దిగళ్ల ప్రకాష్ కుటుంబాన్ని నారా భువనేశ్వరి పరామర్శించారు. మంగళవారం భువనేశ్వరి చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక గుండెపోటుతో 12-10-2023న మృతిచెందిన ప్రకాష్ చిత్రపటానికి నివాళులు అర్పించిన అనంతరం ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి, వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకు న్నారు. ప్రకాష్ కుటుంబ సభ్యులకు రూ.3లక్షల చెక్కు అందించారు.నారా భువనేశ్వరి కార్యక్రమంలో టిడిపి ఇన్చార్జి కందికుంట వెంకటప్రసాద్ తాలూకా పరిధిలోనీ టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విమానాశ్రయంలో భువనేశ్వరికి ఘనస్వాగతం

విశాలాంధ్ర-పుట్టపర్తి: శ్రీ సత్య సాయి విమానాశ్రయంలో నారా భువనేశ్వరి ఘన స్వాగతం లభించింది. మంగళవారం గన్నవరం ఎయిర్పోర్ట్ నుంచి ప్రత్యేక విమానంలో శ్రీ సత్య సాయి విమానాశ్రయానికి ఉదయం 11 గంటలకు చేరుకున్నారు. స్వాగతం పలికినవారు. పుట్టపర్తి నియోజకవర్గ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, మాజీ మంత్రి పరిటాల సునీత, మాజీ మంత్రి నిమ్మల కిష్టప్ప,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, మాజీ ఎమ్మెల్యేలు పార్థసారథి , కందికుంట వెంకట ప్రసాద్ , సవితమ్మ,, జనసేన నాయకుడు పత్తి చంద్రశేఖర్ , సామకోటి ఆదినారాయణ ,తదితర టీడీపీ నాయకులు,జన సేన కార్యకర్తలు స్వాగతం పలికారు. అక్కడి నుంచి ప్రత్యేక కాన్వాయ్ లో పుట్టపర్తి మండలం గాజులపల్లి కి బయలు దేరిన వెళ్లారు.

డైట్ కళాశాలలో సమావేశం

విశాలాంధ్ర - కొత్తచెరువు :మార్చిలో పదవ తరగతి పరీక్షలు జరుగుతున్నందున శ్రీ సత్య సాయి జిల్లాలోనే అన్ని ఉన్నత పాఠశాలలు, కస్తూరిబాయ్, ఎడిటెడ్, ఈ పాఠశాలల హెచ్ఎం లు మండల ఎంఈఓ లకు, ఈనెల 15వ తేదీ బుక్కపట్నంలోనే డైట్ కళాశాలలో మధ్యాహ్నం రెండు గంటలకు ఈ పరీక్షలపై సమావేశం నిర్వహించడం జరుగుతుందని. జిల్లా విద్యాశాఖ అధికారి మీనాక్షి, జిల్లా వృత్తివిద్యాల అధికారి లాజర్, ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కడప ఆర్జెడి విచ్చేస్తారన్నారు. ఈ పరీక్షలపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున వారు ఈ సమావేశానికి తప్పనిసరిగా హాజరు కావాలని వారు కోరారు.

ముఖ్యమంత్రిగా గెలిపించుకుందాం..మరిన్ని పథకాలు తెచ్చుకుందాం

విశాలాంధ్ర - ముదిగుబ్బ : నక్కలపల్లి దొరిగిల్లు క్వార్టర్స్, గ్రామాలలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించిన ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి, హిందూపూర్ పార్లమెంట్ అభ్యర్థి శాంతమ్మ , గడపగడపకు వెళ్లి జగనన్న ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి మరియు వారి కుటుంబాలకుఅందుతున్న సంక్షేమ లబ్ధి వివరాలను వివరిస్తూ అదేవిధంగా జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందినాయ లేదా తెలుసుకుంటూ ప్రజలతో జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసి ప్రజలకు మరిన్ని పథకాలు వచ్చేలా చూద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఇందుకూరు నారాయణరెడ్డి, సివి నారాయణరెడ్డి,జడ్పిటిసి తిరుమల సేవే నాయక్, వైస్ ఎంపీపీ వెంకటేశ్వర్ రెడ్డి, దొరిగళ్ళు సర్పంచ్ రాణి, చంద్ర, సర్పంచులు, వాలంటీర్లు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నేడే చింత తోపు వేల పాట

విశాలాంధ్ర-గుడిబండ: మండలంలోని మోరబాగల్ చింత చెట్లు వేలం పాటను బుధవారం ఉదయం 10 గంటల 30 నిమిషాలకు నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి రమేష్ తెలిపారు. చింత చెట్టుకు 2000 వేలు డిపాజిట్ చెల్లించి వేలం పాటలో పాల్గొనని తెలిపారు. గ్రామపంచాయతీకి ఎటువంటి బకాయిలు లేనివారు వేలం పాటకు అర్హులని తెలిపారు. ఈ క్రమంలో సర్పంచ్ తిప్పస్వామి,ఈవోఆర్డి నాగరాజు నాయక్ పాల్గొంటారని తెలిపారు.

పాఠశాల ప్రహరీ నిర్మాణంలో...అంతా గోల్ మాల్

విశాలాంధ్ర-పెనుకొండ: మండల పరిధిలోని కురుబ వాండ్లపల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ఉంది గ్రామ పరిధిలోని సర్వేనెంబర్ 331, 332 ,లో 2 ఎకరాల 70 సెంట్లు స్థలంలో పాఠశాల నిర్మించారు. ఈ పాఠశాలకు 2018-2019 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ నిధులు 24 లక్షలతో పాఠశాలకు అవసరమైన ప్రహరీ గోడ నిర్మించడం జరిగింది. ఈ ప్రహరీ గోడ నిర్మించడంలో 24 లక్షల రూపాయలకు గాను ఇంతవరకు నాకు నిధులు మంజూరు కాలేదని నిధుల మంజూరు కాకనే నేను నిర్మించినటువంటి ప్రహరీ గోడను సిమెంట్ లారీ ఇరుక్కు ఉందని ఉద్దేశంతో ప్రహరిని కొంత భాగము తొలగించారు. తర్వాత స్కూల్ కమిటీ తీర్మానం లేకుండానే కొత్తగా ప్రహరీ నిర్మించాలని, పాత ప్రహరి నుంచి 10 మీటర్లు దూరంతో కొత్తగా ప్రహరీ నిర్మించుటకు గుంతలు తీయగా విద్యార్థులకు రానుపోను చాలా ఇబ్బందిగా మారడంతో ఉపాధ్యాయులు ఎర్రజెండాలు పాతి తగిన జాగ్రత్తలు ఉపాధ్యాయులు తీసుకుంటున్నారు. కొత్తగా ప్రహరీ నిర్మించడానికి పాత ప్రహరీ నుంచి ప్రభుత్వ స్థలంలోని 10 మీటర్లుదూరం పెట్టడం వలన అంగన్వాడి కేంద్రం కాంపౌండ్ బయటకు వెళ్తుందని అంగన్వాడి కేంద్రం కూడా పాఠశాల పరిధిలో ఉందని ఈ విషయాన్ని కొత్తగా ప్రహరి నిర్మాణం వద్దని పడిపోయిన పాత ప్రహరీని పునర్నిర్మించాలని మాజీ సర్పంచ్ సోమశేఖర్ తనకు బిల్లు మంజూరయ్య వరకు ప్రహరిని మాట్లాడకూడదని తెలిపారు. ఇదే విషయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రహరీని తొలగించకుండా పాత ప్రహరి పునర్ నిర్మించాలని ఈ విషయాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారికి మండల పరిషత్ విద్యాశాఖ అధికారికి విన్నవించామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు తెలిపారు. ఇలా చేయడం వలన పిల్లలకు అనేక ఇబ్బందులు గురి అవుతారని ఉపాధ్యాయులు తెలిపారు. పాఠశాల ఖాళీ స్థలంలోని సర్పంచ్ చేయుచున్న కాంట్రాక్ట్ పనులకు కంకర ,సిమెంట్, ఇసుక ,నిల్వ చేయడం వాటిని కలుపుకొని రోడ్లు వేసుకోవడానికి ఉపయోగించడం వలన లారీలు తిరగడం వలన పిల్లలకు ఇబ్బంది కలుగుతుందని ఉపాధ్యాయులు తెలిపారు. వెంటనే పడిపోయిన ప్రహరీ గోడను విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకొని నిర్మింపజేసి పిల్లలకు భద్రత కల్పించాలని పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు.

పేద ప్రజల ఆరోగ్యమే మా లక్ష్యం

విశాలాంధ్ర-ధర్మవరం: పేద ప్రజల ఆరోగ్యమే మా లక్ష్యము అని మెడికల్ ఆఫీసర్ పుష్పలత తెలిపారు. ఈ సందర్భంగా దర్శనమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బడన్నపల్లి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని-2 వారు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదలకు ఎంతో ఉపయోగపడుతుందని మామూలు జబ్బులతో పాటు దీర్ఘకాలిక వ్యాధులకు కూడా న్యాయం చేసే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ శిబిరంలో 396 మందికి వైద్య పరీక్షలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రత్యేక వైద్య నిపుణులు నివేదిత, వెంకటేశ్వర్లచే రోగులకు వైద్య చికిత్సలను అందించి, వైద్య శిబిరాన్ని విజయవంతం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో నబి పంచాయితీ కార్యదర్శి నిర్మల, సర్పంచు, ఆప్తాలమిక్ ఆఫీసర్ ఉరుకుందప్ప, సిహెచ్ఓ కళావతి, హెల్త్ సూపర్వైజర్లు రాజశేఖర్ రెడ్డి, ఎంఎల్ హెచ్పి లు, ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు.

ఉచిత సంతాన సాఫల్య పరీక్షా శిబిరం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని సాయి నగర్ (బాబా గుడి దగ్గర) ఈనెల 14వ తేదీ బుధవారం ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంట వరకు ఉచిత సంతాన సాఫల్య పరీక్షా శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు స్పందన ఆసుపత్రి అధినేత డాక్టర్ బషీర్, డాక్టర్ సోనియాలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మీ ఆశలను శాస్త్ర విజ్ఞానం అనుభవం నైపుణ్యముతో సఫలీకృతం చేయడమే మా లక్ష్యము అని తెలిపారు. డాక్టర్ ప్రియాంక రెడ్డి కాన్సిలెంట్ ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ వైద్య చికిత్సలను అందిస్తూ తగిన మార్గాలను, సలహాలు, సూచనలు కూడా తెలుపుతారని తెలిపారు. ఇప్పటికే ఈ శిబిరాల్లో పాల్గొన్న దంపతులకు మంచి ఫలితాలు కూడా రావడం జరిగిందని తెలిపారు. కావున ఈ శిబిరమును సంతానం లేని వారు సద్వినియోగం చేసుకోవలసినదిగా తెలిపారు.

సిద్ధం సభకు భారీగా తరలి రండి

పోస్టర్లను ఆవిష్కరించిన మంత్రి ఉషాశ్రీ చరణ్

విశాలాంధ్ర-గోరంట్ల: ఈనెల 18వ తేదిన అనంతపురం జిల్లా కేంద్రం సమీపంలోని రాప్తాడులో మన ఇండియన్ పొలిటికల్ సూపర్ స్టార్ జననేత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన జరగబోయే "సిద్ధం" సభకు అనంతపురం జిల్లా, శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా వున్న అన్ని గ్రామాల నుండి వైసీపీ నాయకులు,ప్రజాప్రతి నిధులు కార్యకర్తలు,అభిమానులు పెద్దఎత్తున తరలి వచ్చి సిద్ధం సభను విజయవంతం చేయాలని పిలుపు నిస్తూ మంగళ వారం శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల పట్టణం లోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణంలో సిద్ధం సభకు సంబంధించిన పోస్టర్ల ను స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు తో కలిసి రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి, పెనుకొండ నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కే.వి.ఉషాశ్రీచరణ్ ఆవిష్కరించారు.

ఘనంగా దేవి ఆత్మార్పణ దినోత్సవం

విశాలాంధ్ర-ధర్మవరం: ఆర్యవైశ్యులకుల దేవత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆత్మార్పణ దినోత్సవాన్ని ఆర్యవైశ్య సంఘం వాటి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కన్యకా పరమేశ్వరి దేవి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా స్థానిక కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆలయ అర్చకులు చంద్రశేఖర్ శర్మ, నారాయణ శాస్త్రి ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, వివిధ రకాల పూలతో ప్రత్యేకంగా అమ్మవారి విగ్రహాన్ని అలంకరించారు. ఈ అలంకరణ భక్తాదులందర్నీ ఆకట్టుకుంది. అనంతరం 102 కలిశాలతో ఆర్యవైశ్య మహిళలు స్థానిక పాండురంగ స్వామి దేవాలయం నుండి ఊరేగింపుగా అమ్మవారి దేవాలయానికి చేరుకొని, ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం ఆలయ అర్చకులు వివిధ రకాల పూజలు అనంతరం మహా మంగళ హారతి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. తదనంతరం ఆర్యవైశ్య సంఘం వాటి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలను నిర్వహించారు.ఆర్యవైశ్య భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అఖండ నామ సంకీర్తన నిర్వహించారు. ఆర్య వైశ్యులు ఈ వాసవి మాత ఆత్మవన దినోత్సవం నేత్రపర్వంగా నిర్వహించుకోవడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఊరేగింపులో వచ్చిన వాసవి మాతకు ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున పూజలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు కలవల రాంకుమార్, ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు కలవల మురళీధర్, కార్యదర్శి కాకుమానుసాగర్, ట్రెజరర్ ఓ వి ప్రసాద్, వాసవి మహిళా మండలి అధ్యక్షురాలు పోలమడ రూప రాగిణి, కార్యదర్శి నల్లపేట మంజు సంయుక్త, కోశాధికారి కాకుమాని కళ్యాణి, నగర సంకీర్తన కమిటీ, ఆర్యవైశ్య యువజన సంఘం, భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా రూప రాజా పిసీ ఎంఆర్ పాఠశాల వార్షికోత్సవం

విశాలాంధ్ర - ధర్మవరం : మండల పరిధిలోని నాగులూరులోనీ రూపా రాజా పీసిఎంఆర్ పాఠశాల 16వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా అనంతపురం జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజీ యూనివర్సిటీ జేఎన్టీయూ రిజిస్టర్ డాక్టర్ ప్రొఫెసర్ శశిధర్, ధర్మవరం మండల విద్యాధికారి-2 గోపాల్ నాయక్ విచ్చేశారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ శశిధర్, ఎంఈఓ 2 గోపాల్ నాయక్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ లక్ష్యా సాధలతో శ్రమించాలని తెలిపారు. నిరంతరం శ్రమిస్తూ ఇష్టపడి కష్టపడి చదివినప్పుడే జీవితంలో అనుకున్న లక్ష్యమును నెరవేర్చుతారని తెలిపారు. ప్రతి విద్యార్థి తన భవిష్యత్తులో ఒక లక్ష్యాన్ని నిర్ణయించుకోవాలని తెలిపారు.అనంతరం మండల విద్యాధికారి గోపాల్ నాయక్ ప్రసంగిస్తూ విద్యార్థులందరూ మంచి క్రమశిక్షణతో మంచి విద్యను అభ్యసిస్తూ పెద్దల పట్ల గురువుల పట్ల వినయ విధేయతలు కలిగి, చదువు పట్ల శ్రద్ధాశక్తులు కలిగి ఉండాలన్నారు.అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అమితంగా కట్టుకున్నాయి. గత ఏడాది వివిధ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు రూప రాజ పిసి ఎంఆర్ పాఠశాల తరఫున జ్ఞాపికలు బహుకరించారు.పాఠశాల చైర్మన్ హర్షవర్ధన్, డైరెక్టర్స్ రూప రాజాకృష్ణ,హరినాథ్,జగదీష్ కరస్పాండెంట్ నాగమోహన్ రెడ్డి,ప్రిన్సిపల్ నరేష్కుమార్ రెడ్డి,ఉపాధ్యాయ బృందంవిద్యార్థులు పాల్గొన్నారు.

కంటిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రతి వ్యక్తి తన కంటిని జాగ్రత్తగా కాపాడుకోవాలని, అది బాధ్యతగా తీసుకున్నప్పుడే కళ్ళు ఆరోగ్యంగా ఉంటాయని రిటైర్డ్ కంటి వైద్యాధికారి డాక్టర్ నరసింహులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ శరీరానికి మెదడు, కళ్ళు చాలా ముఖ్యమని తెలిపారు. వృద్ధులు, పిల్లలు, యువతీ, యువకులు కంటి సమస్య ఉన్నవారు తప్పనిసరిగా కంటి వైద్యులచే వైద్య చికిత్సలు తప్పక అందించుకోవాలని తెలిపారు. కంటిని నిర్లక్ష్యం చేస్తే కంటికి ప్రమాదం జరిగి కంటి చూపు పోయే ప్రమాదం ఉందని తెలిపారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల పట్ల ముఖ్యంగా కళ్ల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. మీ కంటి సంరక్షణ మీ చేతుల్లోనే ఉందని తెలిపారు. నాటు వైద్యం, సొంత వైద్యం, ఆర్ఎంపీల వైద్య చికిత్సలు జోలికి పోరాదని తెలిపారు. 40 సంవత్సరాలు దాటిన తర్వాత కంటి చూపు మందగించడం సహజమేనని, అయితే కొందరిలో ఇంకొన్ని కంటి సమస్యలు కూడా తోడయ్యే అవకాశాలు ఉంటాయని తెలిపారు. వాటిని నివారించుకుంటూ ప్రారంభంలోనే గుర్తించగలిగితే కంటి చూపును తప్పక కాపాడుకోవచ్చునని తెలిపారు.

నేడు నారా భువనేశ్వరి రాక

మహిళా ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయండి

విశాలాంధ్ర-ధర్మవరం: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి" నిజం గెలవాలి" అనే కార్యక్రమం ద్వారా పట్టణంలోని గాంధీ నగర్ లో గల శ్రీ మారుతీ రాఘవేంద్ర స్వామి కళ్యాణ మండపమునకు బుధవారం ఉదయం 11-30 గంటలకు వస్తున్నారని టిడిపి నాయకులు పేర్కొన్నారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ కల్యాణ మండపంలో మహిళా ఆత్మీయ సమావేశాన్ని నిర్వహిస్తున్నామని, నియోజకవర్గంలో గల చేనేత మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి మన చేనేత ఆడపడుచు రాష్ట్ర ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, మాజీ మంత్రివర్యులు పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గం ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ హాజరవుతున్నట్టు వారు తెలిపారు. తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయడానికి ఇది ఒక చక్కటి అవకాశం అని తెలిపారు. రానున్న ఎన్నికల్లో నారాచంద్రబాబునాయుడు ని ముఖ్యమంత్రిగా చేయాలని వారు తెలిపారు. 40 వార్డులలో ఉన్నటువంటి చేనేత మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనాలని వారు కోరారు.

అర్హులందరికీ కంటి ఆపరేషన్

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఈనెల 11వ తేదీన ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ శిబిరంలో ఆపరేషన్కు ఎంపికైన 65 మందిని మంగళవారం బెంగళూరు శంకర హాస్పిటల్ కు ఉచిత బస్సు ద్వారా పంపడం జరిగిందని రోటరీ క్లబ్ అధ్యక్షులు జయసింహా, కార్యదర్శి నాగభూషణ తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ వైద్యులచే వైద్య చికిత్సలు అందుకున్న వైద్యుల యొక్క స్లిప్పులు,రోగులకు కావలసిన బట్టలు వగైరా అన్నీ కూడా బస్సులో అమర్చి పంపడం జరిగిందని తెలిపారు. ఉచిత ప్రయాణంతోపాటు, భోజన ప్యాకెట్లు అందించడం జరిగిందని, ఆపరేషన్ అనంతరం తిరిగి ఉచితంగా బస్సుల్లో తీసుకొని రావడం జరుగుతుందని తెలిపారు. తదుపరి ఆపరేషన్ పూర్తి చేసుకున్న వారికి కూడా ఉచితంగా అద్దాలను పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు బోనాల శివయ్య, రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ లబ్ధి కోసమే విద్యార్థులతో ర్యాలీ

విశాలాంధ్ర-ధర్మవరం: రాజకీయ లబ్ధి కోసమే విద్యార్థులతో ర్యాలీ నిర్వహించడం దారుణమని బిజెపి రూరల్ అధ్యక్షులు చిగిచెర్ల అరవింద్ రెడ్డి, నాయకులు గోట్లూరు చంద్ర తుంపర్తి పరమేశులు తెలిపారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ అధికార పార్టీ పబ్లిసిటీ కోసం విద్యార్థినీలు ను ఎర్రటి ఎండలో తిప్పడం భావ్యమా అని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పై ధ్వజమెత్తారు. విద్యార్థుల ప్రగతి జగనన్నతో సాధ్యం సదస్సును నిర్వహించారని, ఆ సదస్సు వల్ల రాజకీయం లాభం పొందాలని చూడటం సరైన కాదని తెలిపారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన ముఖ్యమంత్రి నాలుగు సంవత్సరాలు దాటిన ఉద్యోగాలు ఇవ్వలేదని మండిపడ్డారు. ప్రభుత్వాన్ని రాబోవు రోజుల్లో నిరుద్యోగులే కూల్చివేస్తారని తెలిపారు. ప్రతిపక్షాలపై దాడులు చేసే ఈ విద్యార్థి సంఘాలకు సంఘాలు ఎలా అవుతారని వారు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు డిష్ రాజు, నాయకులు నారాయణస్వామి యాదవ్,రాప్తాటి రాము, చిలకమ్ సూర్యనారాయణ రెడ్డి, నబి రసూల్, మార్కెట్ రహీం, రాజా, గంధమనేని నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు దుస్తుల దుకాణం దగ్ధం

విశాలాంధ్ర-బత్తలపల్లి : ప్రమాదవశాస్తూ దుస్తుల దుకాణం దగ్ధమై భారీగా నష్టం వాటిలినట్లు బాధితుడు వాపోయారు. బాధితుడు కథనం మేరకు ధర్మవరం పట్టణానికి చెందిన రామకృష్ణ బత్తలపల్లిలోని ధర్మవరం రోడ్డుకు మహాదేవ సిల్క్ హౌస్ ఏర్పాటు చేసిచీరలు, యువతులకు చెందిన డ్రస్సులు, మగవారికి చెందిన దుస్తులు వ్యాపారం చేసుకుంటూ జీవనం పొందుతున్నాడు. సోమవారం సాయంకాలం దుకాణంలో పూజ చేసి అనంతరం ఇంటికి వెళ్ళాడు.దీపాలు వెలుగుతూ పక్కనే ఉన్న పూలుకు నిప్పు అంటుకొని దుకాణం అంతా వ్యాపించింది. మంగళవారం ఉదయం పక్కన దుకాణాదారుడు చూసి ఫోన్ చేసి సమాచారం ఇవ్వడంతో వెంటనే వచ్చి చూడగా అప్పటికే పొగ నిండుకొని మంటలు వ్యాపిస్తుండడంతో ధర్మవరం ఫైర్ ఇంజన్ ఆఫీస్ కు ఫోన్ చేయగా వాహనం వచ్చి మంటలను అదుపులోకి తీసుకొచ్చింది. దుకాణంలోని చీరలు, డ్రస్సులు, మగవారి దుస్తులు పూర్తిగా నష్టపోయినట్లు బాధితుడు వాపోయాడు. పూర్తిగా నష్టపోయిన బాధితుడిని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, బుధవారం 14,ఫిబ్రవరి 2024

ఎమ్మెల్యే బాలకృష్ణను నమ్మొద్దు

మహిళలే ప్రభుత్వానికి మూల స్తంభాలు

నాలుగో విడత ఆసరా సభలో సమన్వయకర్త దీపిక

విశాలాంధ్ర-లేపాక్షి : గత ఎన్నికల్లో మహిళలకు మాయమాటలు చెప్పి అధికారం వచ్చిన అనంతరం మాట తప్పిన చంద్రబాబులా కాకుండా అధికారం రాగానే మహిళలకు 4 సంవత్సరాలలో 4 విడతల మహిళా సంఘాల ఆసరా పథకాన్ని అందజేసిన రాష్ట్ర ప్రభుత్వానికి మహిళలే మూల స్తంభాలుగా నిలిచి మరోసారి అధికారంలోకి జగనన్న ప్రభుత్వాన్ని తెస్తారని హిందూపురం సమన్వయకర్త దీపిక పేర్కొన్నారు.. మంగళవారం ఉదయం లేపాక్షి లోని మండల కాంప్లెక్స్ ఆవరణంలో పెద్ద ఎత్తున జగనన్న ఆసరా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన సమన్వయకర్త దీపిక స్థానిక ఎమ్మెల్యే తీరుపై నిప్పులు చెరిగారు. సినిమాలలో బిజీగా ఉంటూ ఖాళీ సమయాల్లో హిందూపురానికి చుట్టపు చూపుల రావడం వారి నాయకులు కార్యక్రమాల్లో పాల్గొనడం తప్ప ఏనాడో ప్రజలతో మమేకమ

వడం కృషి చేయడం జరగలేదని. ఇలాంటి ఎమ్మెల్యే బాలకృష్ణ మాటలు వచ్చే ఎన్నికల్లో నమ్మకుండా ఇంటికి పంపిస్తూ వైసిపి అభ్యర్థిగా నన్ను గెలిపిస్తే స్థానికంగా అందరికీ అండగా ఉంటానని ఆమె పేర్కొన్నారు. జడ్పిటిసి సభ్యుడు శ్రీనివాసరెడ్డి మండల కన్వీనర్ నారాయణస్వామి సర్పంచ్ ఆదినారాయణలు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఇష్టారాజ్య ంగా జన్మభూమి కమిటీల పేరుతో జనాన్ని మోసం చేయడమే కాకుండా కార్యాలయాలు చుట్టూ తిప్పుతూ ప్రజలను ఇబ్బంది పెట్టిన పెట్టిన చరిత్ర తెలుగుదేశానికి దక్కుతుందన్నారు. ప్రజా పాలన కోసం ప్రజల సంక్షేమం కోసం ప్రజల అష్ట కష్టాలు తెలుసుకున్న జగనన్న జగనన్న ప్రతి పథకాన్ని నేరుగా లబ్ధిదారునికి అందించడం లేదా ఇంటి వద్దకే పంపించడం ఈ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. కుటుంబం ప్రోత్సహించే మహిళలకు చేయూత అందజేసి ఆ కుటుంబాలలో అన్నగా నిలిచింది జగనన్న అన్నారు. వచ్చే ఎన్నికల్లో పురం లో వైసీపీ ప్రభుత్వం వస్తుందని మహిళలకు అన్ని విధాల అభివృద్ధి చేయడమే కాకుండా ప్రతి కుటుంబాన్ని బాధ్యతగా అండగా నిలుస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వాసుదేవ్ గుప్తా ఏసీ రామిరెడ్డి ఏపిఎం రామకృష్ణ వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కాంట్రాక్ట్ నారాయణస్వామి వైస్ ఎంపీపీ 2 లీలావతి ప్రభాకర్ గౌడ్ సర్పంచ్ మంజునాథ్ చలపతి ఇరుపాన్ శ్రీరామ్ రెడ్డి చంద్ర తిప్పన్నా మహిళా సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు భరోసా

విశాలాంధ్ర - అగళి : జగనన్న ఆరోగ్య సురక్ష పేద ప్రజలకు గొప్ప వరం లాంటిదని స్థానిక సర్పంచ్ సరస్వతి వెంకటస్వామి పేర్కొన్నారు. మండల పరిది లోని నరసంబూది గ్రామపంచాయతీలో మంగళ వారం రెండవ విడత జగనన్న సురక్ష శిబిరాన్ని స్థానిక సర్పంచ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, మాట్లాడుతూ ముందుగానే జబ్బులను గుర్తించి వారికి మెరుగైన వైద్యం అందించి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా చేయాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. డాక్టర్లు దాదాపు 200 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో చిరుధాన్యాలు పోషక పదార్థాల స్టాళ్లు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సరస్వతి వెంకటస్వామి, ఎంపిటిసి మంజుల సతీష్ గౌడ్, ఎంపీడీవో రాజేంద్ర ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ రెహమాన్ సాబ్, పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్, స్వచ్ఛభారత్ మిషన్ కోఆర్డినేటర్ వెంకటేష్,ఐ సి డి ఎస్ సూపర్వైజర్ కె.లీలావతి,అంగన్వాడి కార్యకర్తలు గృహ సారథులు ఆరోగ్యశాఖ సిబ్బంది పిహెచ్ ఎన్ లక్ష్మీదేవి సూపర్వైజర్లు నరసారెడ్డి జయమ్మ ల్యాబ్ టెక్నీషియన్ భూషణ్‌నాయక్ హెల్త్ అసిస్టెంట్‌లు సుబ్బయ్య సుందరయ్య,గంగిరెడ్డి, ఏఎన్ఎం జ్యోతి,ఎమ్మెల్ హెచ్ పి లు, ఆశావర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

మహిళా సాధికారతకు కృషి

విశాలాంధ్ర-గోరంట్ల: మహిళా సాధికారతకు కృషి చేస్తున్న జగనన్న ప్రభుత్వం అని, మహిళ లోకం అండగా ఉండి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రిగా చేసుకోవాలని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పెనుకొండ నియోజకవర్గం అభ్యర్థి ఉషశ్రీ చరన్ పేర్కొన్నారు, గోరంట్ల పట్టణంలోని బాలల ఉన్నత పాఠశాల ఆవరణంలో నిర్వహించిన'వై.యస్.ఆర్ఆసరా నాలుగో విడత కార్యక్రమంను రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు పెనుకొండ నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కే.వి.ఉషశ్రీ చరణ్ ప్రారంభించారు,ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళా సాధికారత లక్ష్యంగా అక్కచెల్లెమ్మల సంక్షేమం అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టారని,కావున మహిళా సాధికారతకు కృషి చేస్తున్న మన జగనన్న ప్రభుత్వంకు యావత్తు మన మహిళా లోకం అండగా వుండి మళ్లీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగనన్నను ఆశీర్వదించాలన్నారు, ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో సూపర్ సిక్స్ ఉచిత పథకాలు పేరుతో మళ్ళీ రాష్ట్ర ప్రజలను మోసం చేయుటకు టీడీపీ చంద్రబాబు నాయుడు కుట్ర పడుతున్నాడన్నారు, టీడీపీ, జనసేన, కాంగ్రెస్,బీజేపి ఇలాంటి వంద కూటములు కలిసి వచ్చినా మన జగనన్న విజయంను ఆపలేరని తెలియజేశారు,అనంతరం స్వయం సహాయక సంఘాల అక్కచెల్లెమ్మలకు మెగా చెక్కును అందజేసి సీఎం వై ఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి థాంక్యూ సీఎం సార్ అంటూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, మీ ఇంటి ఆడపడుచు గా నన్ను ఆశీర్వదించాలని ఆమె కోరారు, అలాగే మండలంలోని

1235 సంఘాలకు 18786 మంది సభ్యులకు వైయస్సార్ 0 వడ్డీ 22. 94 కోట్లు మొత్తం నాలుగు విడుదల మొత్తం 37.72 కోట్లు మెగా చెక్కును ఆమె అందజేశారు, సర్పంచ్ సరోజ నాగే నాయక్, ఎంపీపీ ప్రమీల మూర్తి, వైస్ ఎంపీపీ నాగభూషణ్ రెడ్డి, రామలక్ష్మమ్మ, జడ్పిటిసి పాలే జయరామ్ నాయక్, ఉప సర్పంచ్ రాజారెడ్డి, మండల కన్వీనర్ లక్ష్మినరసప్ప, ఎంపీడీవో అరుణ్ కుమార్, ఏపీఎం నారాయణ, అగ్రి చైర్మన్ పోతుల రామకృష్ణారెడ్డి, జిల్లా సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ రైతు విభాగం అధ్యక్షుడు పాటూరి శంకర్ రెడ్డి,సింగిల్ విండో అధ్యక్షులు రఘురామిరెడ్డి, రామచంద్రారెడ్డి, పద్మనాభరెడ్డి, జడ్పీ కో ఆప్షన్ డాక్టర్ భాషా,మండలకోఆప్షన్ అబ్దుల్ జబ్బర్,సర్పంచులు అశ్వర్థ రెడ్డి,మాజీ జెడ్పటీసీ ఆర్. వెంకటరెడ్డి ప్రభాకర్ రావు, బూదిలి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,నార్సింపల్లి వెంకట శివారెడ్డి,రాఘవేంద్ర రెడ్డి, హరినాథ్ రెడ్డి,గంపల రమణారెడ్డి మండల సచివాలయ కన్వీనర్ సమరసింహారెడ్డి, మండల సేవాదళ్ మిక్చర్ కృష్ణారెడ్డి, రామాంజినేయులు,వినోద్‌కుమార్,రంగారెడ్డి, ప్రమీలముసలిరెడ్డి, వడునాయక్,కామగారెడ్డి పల్లి గోవింద రెడ్డి,సర్పంచ్ చిన్న గంగప్ప,సుబ్బారెడ్డి, నరసిరెడ్డి,తులసి కుమార్, గంగిరెడ్డి,బాబావలి, విజయ సింహా రెడ్డి,రాజేష్ నాయక్,వరుణ్ కుమార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.అలాగే వైయస్ రాజశేఖర్ మరియు వైయస్ జగన్మోహన్ రెడ్డి చిత్ర పటా లకు పాలాభిషేకం చేశారు.

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి

రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి

విశాలాంధ్ర-రొద్దం: స్థానిక రోద్దకాంబ దేవి ఆలయ ప్రాంగణంలో మంగళవారం నాలుగో విడత ఆసరా నిధులు చెక్కు పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్ మహిళలు ఆర్థికంగా ఎదగాలంటే మరోసారి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకుందామని పెద్ద ఎత్తున విచ్చేసిన మహిళా సంఘాల సభ్యులకు విజ్ఞప్తి చేశారు. ఇదే సందర్భంగా జగనన్న పాదయాత్రలో ఇచ్చిన హామీల లో భాగంగా మహిళలకు డ్వాక్రా రుణాల వడ్డీ మాఫీ, రుణమాఫీ, జగనన్న గృహాలు, జగనన్న ఆరోగ్యశ్రీ, అమ్మవడి, నాడు నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చి ప్రైవేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను తీర్చి దిద్దారని, మరో మారు ముఖ్యమంత్రి చేసుకుంటే వచ్చే జూన్ నుండి ప్రభుత్వ పాఠశాలలో ఐబీఎస్ సిలబస్ ను ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశపెట్టి బడుగు బలహీన వర్గాల పిల్లలకు మంచి చేయాలని కృత నిశ్చయంతో చర్యలు చేపట్టారని, ఐబీఎస్ సిలబస్ విద్యను అభ్యసించాలంటే ప్రైవేట్ విద్యా సంస్థల్లో సంవత్సరానికి ఐదారులక్షలు రూపాయలు ఖర్చు పెట్టాల్సి వస్తుందని, వాలంటీర్ల ద్వారా మన ఇంటి దగ్గరికి అన్ని సంక్షేమ పథకాలు అందే విధంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి చర్యలు చేపట్టారని, గతంలో ఎన్నడూ లేనివిధంగా సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి అనుతున్నాయని, మహిళలు గత ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు పాదయాత్రలో బంగారు రుణాలు, డ్వాక్రా రుణాలు, రైతు రుణమాఫీ హామీలు ఇచ్చి అధికారం రాగానే ఆరకొరకు నిధులు మంజూరు చేసి మహిళలను అప్పులు పాలు

చేసినారని విమర్శించారు. ఇప్పుడు మరో మారు మరోసారి మహిళలు మోసగించడానికి గతంలో పొరపాటు జరిగింది. ఈసారి ఒక అవకాశం ఇస్తే పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అమలుపరిచి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తానని, మరో వారు ప్రజల ముందుకు వస్తున్నారని ఎవరో మోసపోవద్దని మహిళలకు అవగాహన కల్పించారు. ఇప్పటివరకు సత్య సాయి జిల్లాలో ఆసరా దాదాపు 700 కోట్లు నిధులు మంజూరు అయ్యాయని, రోద్దం మండలంలో నాలుగో విడతగా దాదాపు 873 సంఘాలకు 8638 మహిళా సభ్యులకు 33,38,30,184,00 కోట్లు ఆమె మహిళా సంఘాలకు ఆసరా మే ఘూ చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఎ పి డి నరసయ్య, ఎంపీడీవో కేశవరెడ్డి, ఎంపీపీ చంద్రశేఖర్, జెడ్పిటిసి పద్మకులప్ప, స్వచ్ఛంద రాష్ట్ర డైరెక్టర్ బి నారాయణ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ కలిపి శ్రీనివాసులు, కన్వీనర్ తిమ్మయ్య, నాయకులు నగురూరు నారాయణరెడ్డి, సి నారాయణ రెడ్డి, అక్కలప్ప, పువ్వంసుధాకర్ రెడ్డి, జై మారుతి రెడ్డి, ఎంపీటీలు, సర్పంచులు, పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దేశవ్యాప్త గ్రామీణ బందును జయప్రదం చేయండి

సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు ఎస్. లోకేష్, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు. ఎం. మల్లికార్జున

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండల కేంద్రంలో ఆటో , హమాలి కార్మికులతో కలిసి గ్రామీణ భారత్ బందును జయప్రదం చేయాలని నాయకులు కోరారు. ఈ సందర్భంగా సిఐటీయు జిల్లా కమిటీ సభ్యులు ఎన్.లోకేష్ మాట్లాడుతూ దేశంలో ప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 16వ తేదీ చేపట్టే బందులో ప్రతి ఒక్క కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధాలను అవలంబిస్తూ కార్మికుల హక్కులను కాలరాస్తుందని మండిపడ్డారు. బ్రిటిష్ కాలంలో కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడ్లు గా మార్చి కార్పొరేట్ సంస్థల చేతిలో కార్మిక వర్గాన్ని బానిసలుగా మార్చుతుందని మండిపడ్డారు. అదేవిధంగా ప్రభుత్వ రంగ సంస్థలను ఆదాని ,అంబానీలకు దారాదత్తం చేస్తూ ప్రైవేటీకరణ చేయదాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. మోడీ ప్రభుత్వం ఇప్పటికే బ్యాంకులను ,కొన్ని రైల్వే లైన్లను, ఎయిర్పోర్టులను .ఓడరేవులను రోడ్లను ,విద్యుత్ సంస్థలను ప్రవేట్ సంస్థలకు అప్పజెప్పడం జరిగిందన్నారు. ఇక రాష్ట్రంలో కార్మికుల తమ హక్కుల కోసం పోరాడితే వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులు ప్రయోగించి సిఐటియు నాయకులను కార్మికులను అక్రమంగా అరెస్టు చేయించడం అక్రమ నిర్బంధాలకు పాల్పడడం వంటి ప్రయత్నాలు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు చట్టపరంగా కార్మికులకు అందాల్సిన హక్కులను అందించకుండా హక్కుల సాధనకై పోరాడే కార్మికులపై ఇంతటి నిర్బంధాన్ని విధించడం చరిత్రలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయలేదని మండిపడ్డారు .అందుకనే కార్మిక వర్గం తమ హక్కుల సాధన కోసం అదే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చే కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు ఐక్యంగా ఈనెల 16వ తేదీ జరిగే దేశవ్యాప్త గ్రామీణ బంద్ ను ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని తెలిపారు. అదేవిధంగా ప్రతి సంఘటిత అసంఘటిత కార్మికులుపాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు హమాలి యూనియన్ అధ్యక్షులు పెద్దన్న, ఉపాధ్యక్షులు లింగన్న, హమాలి సభ్యులు, మల్లేష్, వెంకటేశులు,శశి, ఆటో యూనియన్ సభ్యులు బేకరీ తిప్పేస్వామి, అంజి, మకాశి తిప్పేస్వామి, గోవింద తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్ నస్రీనా పార్థివదేహానికి నివాళులర్పించిన మంత్రి ఉషాశ్రీచరణ్

విశాలాంధ్ర-గోరంట్ల:పట్టణంలోని గోరంట్ల-4 సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న మునీర్ వాలంటీర్ నస్రీనా అనారోగ్యంతో మరణించింది, విషయం తెలుసుకున్న వెంటనే వారి స్వగ్రామంకు వెళ్లి వారి మృతి పట్ల సంతాపం తెలుపుతూ భౌతిక దేహానికి నివాళులు అర్పించిన రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు ,పెనుకొండ నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కే.వి.ఉషశ్రీ చరణ్ అధైర్యపడవద్దు మీకు అండగా నేనున్నా అంటూ వారి కుటుంబసభ్యులను ఓదార్చి,వారి కుటుంబంకు అన్ని విధాలుగా అండగా ఉంటామని మంత్రి ఉషశ్రీ చరణ్ భరోసా ఇచ్చారు, ఈ కార్య మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నూర్ మొహమ్మద్, పాలే జయరామ్ నాయక్, క్రమంలో రఘు రామిరెడ్డి, అగ్రి చైర్మన్ పోతుల రామకృష్ణారెడ్డి, మండల కన్వీనర్ లక్ష్మీ నరసప్ప,పట్టణ కన్వీనర్ దనరెడ్డి,ఉప సర్పంచ్ రాజారెడ్డి పాల్గొన్నారు.

అన్ని ఏర్పాట్లు చేపట్టాలి

జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం : సార్వత్రిక ఎన్నికలు -2024 నేపథ్యంలో స్ట్రాంగ్ రూమ్ మరియు డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉరవకొండ అసెంబ్లీ నియోజకవర్గంకు సంబంధించి ఉరవకొండ పట్టణంలోని జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేయనున్న స్ట్రాంగ్ రూమ్ మరియు డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను జాయింట్ కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల ముందస్తు ఏర్పాట్లను చర్చించి, సంబంధిత అధికారులకు తగిన సూచనలను జాయింట్ కలెక్టర్ జారీ చేశారు. అన్ని రకాల ఏర్పాట్లను ముందుగానే చేపట్టాలని ఆదేశించారు. అనంతరం ఉరవకొండ కార్యాలయంలో ఎన్నికల నియోజకవర్గ నోడల్ అధికారులతో జెసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించి ముందస్తు ఏర్పాట్లు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఆర్వో శిరీష, డిఎస్పి శివభాస్కర్ రెడ్డి, తహసిల్దార్ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

వాహనాలను తనిఖీ చేసిన ఎస్ఐ

విశాలాంధ్ర-లేపాక్షి: ఎలిమెంట్ లైసెన్స్ లేకుండా పిల్లలకు వాహనాలు ఇచ్చి ప్రయాణాలు చేయమంటే చర్యలు తప్పవని ఎస్ఐ గోపి వాహనదారులను హెచ్చరించారు. మండలంలోని గలిబిపల్లి క్రాస్ జాతీయ రహదారిలో మంగళవారం సాయంత్రం యస్ఐ గోపితో పాటు పోలీసులు వాహనాలను తనిఖీ చేసారు. వాహనాల రికార్డులు, డ్రైవింగ్ లైసెన్సులు తదితర వాటిని పరిశీలించారు. రికార్డులు లేని వాటికి అపరాద రుసుంను వసూలు చేసారు..

పీఎం విశ్వకర్మ అభ్యర్థులకు శిక్షణ ప్రారంభం

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కింద బార్బర్ యాక్టివిటీలో అర్హులైన అభ్యర్థులకు జన శిక్షణ సంస్థ శిక్షణా కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని జన శిక్షణ సంస్థ డైరెక్టర్ డా.సౌదగర్ తెలిపారు. మంగళవారం నగరంలోని నెహ్రూ యువకేంద్రంలో ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కింద బార్బర్ యాక్టివిటీలో అర్హులైన అభ్యర్థులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమం 7 రోజులు పాటు నిర్వహించడం జరుగుతుందని జన శిక్షణ సంస్థ డైరెక్టర్ తెలిపారు. శిక్షణ చివరి రోజున వారి నైపుణ్యాన్ని పరీక్షించి అర్హత సంపాదించిన వారికి విశ్వకర్మ ఐడెంటి కార్డు ఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణకాలంలో రోజుకు 500 రూపాయల భృతితో పాటు శిక్షణకు రానుపోను ఖర్చులకు వెయ్యి రూపాయలు చొప్పున ఒక అభ్యర్థికి ఇస్తామన్నారు. సదరు మొత్తాన్ని ఎన్.ఎస్.డి.సి వారు అభ్యర్థుల ఖాతాలో నేరుగా జమ చేస్తారన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాలను బ్యాచుల వారిగా 40 నుంచి 45 మందికి ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం శిక్షణ కార్యక్రమానికి జిల్లాలోని వివిధ గ్రామాల నుంచి 44 మంది బార్బర్లు హాజరయ్యారన్నారు. ఈ సందర్భంగా డిఐసి జనరల్ మేనేజర్ నాగరాజారావు మాట్లాడుతూ పీఎం విశ్వకర్మ అభ్యర్థులు ఈ శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జన శిక్షణ సంస్థ సిబ్బంది, పీఎం విశ్వకర్మ అభ్యర్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ జాబితాలో అనర్హులను తొలగించండి

విశాలాంధ్ర-కొత్తచెరువు: ఓటర్ జాబితాలో విచారణ నిర్వహించి అనర్హులను జాబితా నుండి తొలగించాలని తాహసిల్దార్ కళావతి, డిప్యూటీ తాహసిల్దార్ స్వాతి తెలిపారు. తాహసిల్దార్ కార్యాలయంలో బిఎల్వోలతో మంగళవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో ఎన్నికలు జరుగుతున్నందున తప్పులు లేకుండా ఓటర్ జాబితాను సిద్ధం చేయాలన్నారు. ఇందులో మరణించిన వారి పేర్లను తొలగించాలని, రెండు చోట్ల ఓటు హక్కు కలిగిన వారిని విచారించి తొలగించాలన్నారు. ఎలాంటి ఫిర్యాదులు రాకుండా పకడ్బందీ కరంగా జాబితాన్ని సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఓలు పాల్గొన్నారు.

బీజేపీ కార్యదర్శి సత్యకుమార్ పర్యటనను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-ఉరవకొండ: బిజెపి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వై. సత్యకుమార్ బుధవారం ఉరవకొండ కి వస్తున్న సందర్భంగా ఆయన పర్యటనను బిజెపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు విజయవంతం చేయాలని ఆ పార్టీ నాయకులు లక్ష్మీనారాయణ, రాజేష్ సిద్ధప్ప, మాలపాటి హరిప్రసాద్, బోయ గోవిందు, తదితరులు పేర్కొన్నారు. మంగళవారం ఉరవకొండలో వారు విలేకరులతో మాట్లాడుతూ రానున్న ఎన్నికలకు నాయకులను కార్యకర్తలను సంసిద్ధం చేయడానికి జాతీయ కార్యదర్శి పర్యటించనున్నట్లు వారు తెలిపారు. స్థానిక వాల్మీకి కళ్యాణమంటపంలో జరిగే బిజెపి పార్టీ సమావేశానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని తెలిపారు. జాతీయ కార్యదర్శిని కలవడానికి పెద్ద సంఖ్యలో వాల్మీకులు తరలి రావాలి... వాల్మీకి యువజన సంఘం నాయకులు సురేంద్ర బిజెపి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సత్యకుమార్ నేడు ఉరవకొండ కి వస్తున్న సందర్భంగా ఆయన్ని కలవడానికి నియోజకవర్గంలోని పెద్ద సంఖ్యలో వాల్మీకులు తరలి రావాలని ఉరవకొండ నియోజక వర్గం వాల్మీకి సంఘం యువజన అధ్యక్షులు ఇంద్రావతి సురేంద్ర పేర్కొన్నారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని జాతీయ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లడానికి తరలి రావాలన్నారు. అత్యంత వెనకబడిన వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని అనేక సంవత్సరాలుగా పోరాటం నిర్వహిస్తున్నామని. రాష్ట్ర ప్రభుత్వం కూడా వాల్మీకులు ఎస్టీ జాబితాలో చేర్చాలని కేంద్రానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చడానికి కృషి చేయాలని అందుకు జాతీయ కార్యదర్శి సత్యకుమార్ ఒత్తిడి తీసుకురావాలని ఆయనను కలిసి విజ్ఞప్తి చేయడానికి తరలి రావాలన్నారు.

వైసీపీ విజయమే లక్ష్యం



విశాలాంధ్ర-ఎన్‌పికుంట : ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు అర్హులకు ఇంటి వద్దనే అందించాలంటే వైయస్సార్సీపీని మరోసారి అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా వైకాపా పార్టీ శ్రేణులు, అభిమానులు, రైతులు సంయుక్తంగా కృషి చేయాల్సిన అవసరం ఉందని కదిరి నియోజకవర్గ సమన్వయకర్త బి.ఎస్ మక్బూల్ అహ్మద్ పిలుపునిచ్చారు మంగళవారం మండలములోని గౌకనపల్లి పంచాయతీ గ్రామంలోని కమ్మ గుట్టపల్లి లో వైకాపా పార్టీ కన్వీనర్ కొత్త రంగారెడ్డి అధ్యక్షతన వైకాపా నాయకులు ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామాల్లో వైకాపాశ్రేణులు కార్యక్రమాన్ని చేపట్టారు. వైకాపా శ్రేణులు మండలంలోని కమ్మ గుట్టపల్లి ,దీన్ని మీద పల్లి గౌకనపల్లి, తూర్పు నడిమిపల్లి, ఆసం వారి పల్లి, కొవ్వూరు వాండ్లపల్లి, జవుకుల,సల్లావాండ్లపల్లి, మర్రికొమ్మ దీన్నే గ్రామాలలో నియోజక వర్గ సమన్వయకర్త బిఎస్ మక్బూల్ అహ్మద్, వైఎస్ ఆర్ సీపీ శ్రేణులు పర్యటించారు. నియోజకవర్గ సమన్వయకర్త మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలకు హామీ ఇచ్చి చెప్పిన పథకాలన్నిటిని ప్రజలకు అందించిన ఘనత వైయస్ జగన్ కే దక్కుతుందన్నారు ప్రభుత్వం చెప్పిన మాట ప్రకారం ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను వారి ఇంటి వద్దకే చేరుస్తున్నదని వివరించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ఆర్సిపిని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కార్యకర్తలు సమిష్టిగా కష్టపడి పనిచేసే విజయం సాధించేందుకు కృషి చేయాలన్నారు. గ్రామాల్లో వైఎస్ ఆర్ సీపీ సమన్వయకర్తకు మహిళలు హారతులు పట్టి స్వాగతం పలుకుతున్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి మహమ్మద్ షాకీర్, వైఎస్ఆర్సిపి రాష్ట్ర సిఈ సి సభ్యులు పూల శ్రీనివాసరెడ్డి, వజ్ర భాస్కర్ రెడ్డి, బాలకృష్ణ నాయుడు మండల వైకాపా నాయకులు ఆదిరెడ్డి, షామీర్ భాష, కేశవరెడ్డి, తిమ్మారెడ్డి పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన వాల్మీకి శంకర్

విశాలాంధ్ర-కొత్తచెరువు : ఈనెల 18వ తేదీ సిద్ధం సభ అనంతపురంలో జరుగుతున్నందున రాయల సీమ వైసిపి ఇంచార్జ్ రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అక్కడ జరుగుతున్న ఏర్పాట్లును పరిశీలించడానికి విచ్చేయడంతో వైసిపి నాయకుడు పాదయాత్ర వాల్మీకి శంకర్ ఆయనను కలిశారు. పుట్టపర్తి నియోజకవర్గంలోనే వైసీపీ పార్టీ స్థితిగతుల గురించి ఆయనకు తెలియజేశారు. రాబోయే ఎన్నికల్లో వైసీపీ గెలుపే ధ్యేయంగా పనిచేయాలని ఆయన వారికి సూచించారు.

వైసీపీలోకి చేరికలు

విశాలాంధ్ర-ఎన్‌పికుంట:మండలంలోని గౌకనపల్లి పంచాయతీ దీన్నిమీదపల్లి గ్రామానికి చెందిన బిజెపి నాయకులు కదిరి రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం కదిరి నియోజకవర్గ సమన్వయకర్త బిఎస్ మక్బూల్ అహ్మద్ సమక్షంలో వైఎస్ఆర్సీపీలోకి చేరారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఆదరణ చూసి వైసిపి లోకి చేరడం జరిగిందన్నారు. వైసీపీ విజయానికి తన వంతు కృషి చేయడం జరుగుతుందన్నారు.

జిల్లా పంచాయతీ అధికారి విజయ్ కుమార్ పర్యటన

విశాలాంధ్ర-గుడిబండ:గుడిబండ గ్రామ సచివాలయం ను జిల్లా పంచాయతీ అధికారి విజయ్ కుమార్ సందర్శించారు. ఈ క్రమంలో ఆయన పంచాయతీ కార్యదర్శులతోను సర్పంచ్ లతోనూ సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి పన్ను, నీటి పన్ను, సక్రమంగా వసూలు చేయాలని, అలాగే 15వ ఆర్థిక సంఘం నిధులను సద్వినియోగం చేసుకొని గ్రామ అభివృద్ధి కోసం వినియోగించుకోవాలని తెలిపారు. అదేవిధంగా స్థానికంగా నిధులను సమకూర్చు కోవాలని సర్పంచులను ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో ఈఓఆర్డి నాగరాజు నాయక్, సర్పంచ్ కరుణాకర్ గౌడ్, పంచాయతీ కార్యదర్శులు మండలంలోని మండలంలోని సర్పంచులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

రథయాత్రకు స్వాగతం పలుకుదాం

విశాలాంధ్ర-ముదిగుబ్బ: భారతీయ జనతా పార్టీ అగ్రికల్చర్ రాష్ట్ర రీసెర్చ్ కో కన్వీనర్ సోమల ప్రకాష్ నాయుడు పిలుపుమేరకు బుధవారం మధ్యాహ్నం సమయం మూడు గంటల 30 నిమిషాలకు ముదిగుబ్బ పాత ఊరు నుంచి స్వామివారి రథం ప్రారంభోత్సవం జరగనుంది ఆహ్వానం కార్యక్రమంలో ఈనెల 21వ తారీకు కదిరిలో శ్రీ అయోధ్య సీతారాముల కళ్యాణం మహోత్సవం జరగనుంది అందులో దాదాపు 11 మండలాల నుంచి స్వామి వారి రథయాత్ర ప్రారంభోత్సవం జరిగి నేడు ముదిగుబ్బ మండలంలో 15.వ రోజు గ్రామాలలో సీతారాములు వారి రథం సందర్శించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులు టెంకాయ కర్పూరాలతో మరియు, భజన సంఘం వారు పా ల్గొని పాటలు మరియు కీర్తనలతో స్వామీ వారికి ఆహ్వానం మరియు రామభక్తులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.